మార్చి 6, 2006

## వాణిజ్యేతర (నాన్‌ట్రేడ్) కరెంట్ అకౌంట్ లావాదేవీల రంగంలోకి మరిన్ని సంస్థలు

## పౌరులకు ఇకపై విదేశీ మారకద్రవ్యం అందుబాటు సులభతరం

వ్యక్తులు విదేశీ మారకద్రవ్యాన్ని సులభంగా పొందడానికి వీలు కలిగిస్తూ తీసుకున్న చర్యలను వివరిస్తూ భారతీయ రిజర్వు బ్యాంకు వారు నేడు ఒక సర్క్యులర్‌ను జారీ చేశారు. ఈ సర్క్యులర్ ప్రకారం ఎంపిక చేసిన పూర్తి స్థాయి విదేశీ ద్రవ్య మారక వ్యాపారులు (ఎఫ్ఎఫ్ఎంసి) పట్టణ/నగర సహకార బ్యాంకులను, అలాగే ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను వాణిజ్యేతర (నాన్‌ట్రేడ్) కరెంట్ ఖాతాకు సంబంధించిన లావాదేవీలకు విదేశీ మారకద్రవ్యాన్ని విడుదల/చెల్లింపులు చేయడం వంటి కార్యకలాపాలను విస్తృత స్థాయిలో చేపట్టడానికి అనుమతించారు.

విదేశీ మారకద్రవ్యానికి సంబంధించిన పద్ధతులను క్రమంగా సరళీకృతం చేసిన ఫలితంగా సాధారణ వ్యక్తి ఇకపై భారతీయ రిజర్వు బ్యాంకుతో నిమిత్తం లేకుండా అనేక విధాలైన నాన్‌ట్రేడ్ కరెంట్ ఖాతాల లావాదేవీలను చేపట్టడానికి వీలు కలిగింది. ఉదాహరణకు వ్యక్తులు లేదా పౌరులు విహార పర్యటనకు, వైద్య చికిత్సకు, విదేశాలలో చదువులకు సాధారణ వాణిజ్యేతర కరెంట్ అకౌంట్ లావాదేవీల కోసం విదేశీ మారకద్రవ్యాన్నే విరివిగా పొందవచ్చు. ఇప్పటివరకూ ఈ సౌకర్యాలు కేవలం అధీకృత డీలర్ల

ద్వారా మాత్రమే లభ్యమయ్యేవి. ఇకపై ఎన్నుకోబడిన పట్టణ/నగర సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు పూర్తి స్థాయి విదేశీ మారకద్రవ్యం వ్యాపారం చేసే సంస్థల సేవలు పౌరులకు అందుబాటులోకి వస్తాయి.

ద్వితీయ స్థాయి అధీకృత డీలర్లుగా వ్యవహరింపబడుతున్న ఈ సంస్థలు ప్రైవేటు పర్యటనలు వ్యాపార ప్రయాణాలు ప్రపంచంలో నిర్వహించబడే వివిధ సమావేశాలకు మరియు శిక్షణ కోసం చెల్లించే ఫీజులు ప్రదర్శనలు, పోటీలు, ప్రాయోజిత కార్యక్రమాలకు, సినిమా షూటింగ్‌ల కోసం, విదేశాలలో వైద్య చికిత్సలు, విదేశీ విశ్వవిద్యాలయాలతో కుదుర్చుకున్న విద్యా సంబంధమైన ఏర్పాట్ల కోసం, దేశ విదేశాలలో జరిగే పరీక్షలకు కట్టవలసిన ఫీజుల చెల్లింపులు, జిఆర్ఐ, టోఫెల్ మొదలైన అధిక స్కోరు సీట్ల కోసం ఉద్యోగం, మరియు ప్రాసెసింగుల నిమిత్తం  చేసుకునే ధరఖాస్తులపై కట్టే ఎసెస్‌మెంట్ ఫీజులు, వలస వెళ్ళడం, తత్సంబంధమైన ఫీజుల చెల్లింపులు, వ్యక్తుల నైపుణ్యం/యోగ్యతా పత్రాలపై ఫీజుల చెల్లింపు, వీసా ఫీజులు, నమోదు ఫీజులు, అంతర్జాతీయ సంస్థలలో సభ్యత్వ ఫీజు మొదలైన కారణాలకు చెల్లింపులు చేయగలరు.

సాధారణ పౌరులకు విదేశీ ద్రవ్యం సులభంగా అందాలనే లక్ష్యంతో వివిధ వ్యవస్థల మధ్య పోటీ ఉత్తమ సేవా ప్రమాణాలకు దారితీస్తుందన్న ఆశాభావంతో రిజర్వు బ్యాంకు ఇటువంటి మధ్యస్థాయి విదేశీ ద్రవ్య వ్యాపార వ్యవస్థను మరింత విస్తృత పరచి పటిష్ఠం చేయాలని నిర్ణయించింది.

ప్రస్తుతం అధీకృత వ్యక్తులు చేపట్టే కార్యకలాపాల పరిధిని

పెంచి వాటిని సరళీకృతం చేయాలనే ఉద్దేశంతో భారతీయ రిజర్వు బ్యాంకు వీటికి సంబంధించిన వీసాలను అధ్యయనం చేసి తగిన సిఫార్సులు చేయడం కోసం ఒక అంతర్గత బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం కోసం అవసరమైన రిపోర్టింగ్ పద్ధతులను సిఫార్సు చేయమని అంతర్గత బృందాన్ని బ్యాంకు కోరింది. ఈ బృందం యొక్క నివేదిక ప్రజల సమాచారం కోసం బ్యాంకు వెబ్‌సైట్‌లో ఉంచబడింది. ఈ అంతర్గత బృందం చేసిన సిఫారసులపై వచ్చిన ప్రజాభిప్రాయానికి అనుగుణంగా విదేశీ ద్రవ్య మారక వ్యాపార రంగంలోకి మరిన్ని సంస్థలను అనుమతించాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈ విషయంపై విడుదల చేసిన ఎపి (డిఆర్ సీరిస్) సర్క్యులర్ నం.25, మార్చి 6, 2006 భారతీయ రిజర్వు బ్యాంకు వారి వెబ్‌సైట్ http:www.rbi.org.in నందు చూడవచ్చును.

**అల్పనా కిల్లావాలా**

చీఫ్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన : 2005 - 2006/1124